http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 3 అక్టోబర్ 2022

సంపుటి : 2 సంచిక : 331

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 4 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




## 'కన్యాశుల్కం' పునరుజ్జీవనం

గురజాడ వారి 'కన్యాశుల్కం' ఒక అపూర్వ నాటక శిల్పం. లెక్కలేనన్ని పునర్ముద్రణలతో ఈ నాటకం ఎప్పటికప్పుడు పునరుజ్జీవనం పొందుతూనే ఉంది. తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలోని 'మానవవికాస వేదిక' కన్యాశుల్కం నాటకాన్ని తాజాగా మళ్లీ ముద్రించింది.

# కేసీఆర్ వ్యూహం ఏమైంది..!



- కేసీఆర్‌కే ఏమీ అర్థం కాకుండా ఉంది?
- మునుగోడు ఉప ఎన్నికల్లో ఏం చేయాలో అర్థం కాకుండా ఉంది
- కేసీఆర్‌కు కూడా ఏం చేయాలనేదానిపై పాలుపోవడంలేదు
- నోటిఫికేషన్ వచ్చినప్పుడు చూద్దాంలే అనే ధోరణికి వెళ్లిపోయారు.
- ప్రభాకర్ రెడ్డికి సీటిస్తే ఓడిస్తామని పార్టీ నేతలు పలువురు బాహాటంగానే ప్రకటిస్తున్నారు
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పరిస్థితి అంతా అయోమయంలో ఉంది.

**మునుగోడు**

తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అంటే రాజకీయ వ్యూహాల్లో ఆరితేరిన వ్యక్తి, గండర గండడుగా పేరు తెచ్చుకున్న వ్యక్తి. అంతటి కేసీఆర్ కు కూడా మునుగోడు ఉప ఎన్నికల్లో ఏం చేయాలో అర్థం కాకుండా ఉంది. అవును.. కేసీఆర్‌కు కూడా ఏం చేయాలనేదానిపై పాలుపోవడంలేదు. దీంతో అభ్యర్థిని ఎంపిక చేయకుండా ఆ వ్యవహారాన్ని పక్కన పెట్టారు. నోటిఫికేషన్ వచ్చినప్పుడు చూద్దాంలే అనే ధోరణికి వెళ్లిపోయారు. మనసంతా కూసుకుంట్లవైపే.. కానీ? టీఆర్ఎస్ తరపున బరిలోకి దించడానికి కేసీఆర్ మనసు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డివైపు మొగ్గుచూపుతోంది. కానీ ఆయన్ని అభ్యర్థిగా ప్రకటించే సాహసం చేయలేకపోతున్నారు. ప్రభాకర్ రెడ్డికి సీటిస్తే ఓడిస్తామని పార్టీ నేతలు పలువురు బాహాటంగానే ప్రకటిస్తున్నారు. కొందరు నేతలు నేరుగా కేసీఆర్‌కే చెప్పారు. దీంతో ఎటూపాలుపోని స్థితిలో ఉన్నారు.

**అనుకున్నదొక్కటి.. అయినది ఒక్కటి**

మునుగోడు కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్థానం. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాడర్‌పై గట్టి -మిగతా3లో

## 'ఫోన్‌లు ట్యాప్ చేస్తుంది సరిపోవడం లేదా?'

**హైదరాబాద్:**



బిజేపీ రాష్ట్ర కార్యాల యంలో వచ్చిన ఇంటలిజెన్స్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. బిజేపీ కార్యాలయంలోకి ఎలా వస్తారని ప్రశ్నించారు. 'ఫోన్ లు ట్యాప్ చేస్తున్నది సరిపోవడం లేదా ? కార్యాలయంలోపలికి వస్తే బాగోదు. ప్రగతి భవన్, తెలంగాణ భవన్‌లో ఐబీ వాళ్ళను పెడ తా.. ఒప్పుకుంటారా ? అక్కడ ఒప్పుకుంటే.. ఇక్కడ రాష్ట్ర ఇంటలిజెన్స్ వారికి పార్టీ కార్యాలయంలో ప్రత్యేక క్యాబిన్ ఏర్పాటు చేయిస్తా' అని తీవ్రంగా మండిపడ్డారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

## ఖర్గేని గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీలో ఏమీ జరగదు

- అక్టోబరు 17న కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికలు
- మల్లికార్జున ఖర్గే, శశి థరూర్ మధ్య ప్రధాన పోటీ
- ప్రచారం ముమ్మరం
- పార్టీలో మార్పు రావాలంటే తన వల్లే సాధ్యమన్న థరూర్
- నెహ్రూ-గాంధీ కుటుంబీకులకు ప్రత్యేకస్థానం ఉంటుందని వెల్లడి

3



## బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ వేగవంతం



- మునుగోడులో టీఆర్ఎస్ నకిలీ ఓట్లు, భారీ బైక్ ర్యాలీలు
- బీజేపీ నేతలపై అక్రమ కేసులకు లీగల్ సెల్‌తో కౌంటర్
- కేసీఆర్ అవినీతి, అసమర్థ పాలనను గ్రామగ్రామాన వివరించాలి

## హింసా రాజకీయాలపై తాము పోరాడుతున్నాం

- అప్పుడు జాతిపితను చంపిన సిద్ధాంతమే..
- ఇప్పుడు విద్వేషాన్ని నింపుతోంది: రాహుల్? గాంధీ
- ఇప్పుడు కొందరు కొత్తగా గాంధీ సిద్ధాంతాలను వల్లిస్తున్నారని వ్యాఖ్య
- గాంధీ సిద్ధాంతాలను చెప్పడం సులువేకానీ



# ముఖ్యమంత్రిని కలిసిన కోరు కంటి చందర్

**ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కావాలి**
**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి**
**రామగుండం కార్పోరేషన్ కు వంద కోట్ల కేటాయించండి**
**రాష్ట్ర ముఖ్యమంత్రి ని కోరిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం )** రామగుండం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన పట్టణమని... పరిశ్రమలకు నిలయంగావున్న పారిశ్రామిక ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ కోరారు. అదివారం హైదరాబాద్ ప్రగతి భవన్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఎమ్మెల్యే చందర్ కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పారిశ్రామిక ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాల, రామగుండం లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, రామగుండం కార్పొరేషన్కు వందకోట్లు నిధులను మంజూరు ఇండస్ట్రియల్ పార్కు త్వరగా ఎర్పాటు చేయాలని విన్నవించారు. రామగుండం నియోజక వర్గం లో సింగరేణి ఎన్టీపీసీ రామగుండం ఎరువుల కర్మాగారం తెలంగాణ జెన్కో కేశోరామ్ లాంటి పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు.రామగుండంలోని ప్రజానీకం రామగుండంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తున్నరని పెద్దపల్లి జిల్లాలో పాలిటెక్నిక్ కళాశాల లేకపోవడం మూలంగా దూర ప్రాంతాల పాలిటెక్నిక్ కళాశాల ఉండటంతో డిప్లొమా కోర్సులు చదవడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డిప్లొమా కోర్సులను అభ్యసించాలను కునే విద్యార్థులు తమ మాధ్యమిక పాఠశాల విద్య పూర్తయిన తర్వాత చాలా సమస్యలను ఎదుర్కొం టున్నాం ని రామగుండం పట్టణంలో ప్రతిష్టాత్మ కమైన పరిశ్రమలు ఉన్నం దున డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన తర్వాత విద్యార్థులకు ఉపాధి లభిస్తుం దన్నారు. రామ గుండంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని కోరారు. రామగుండం నియోజ కవర్గంలో సబ్ రిజిస్ట్రార్ కార్యా లయం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుతం ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పెద్దపల్లి జిల్లా కేంద్రం లో ఉండడంతో నిరుపేదలు పెద్దఎత్తున ఖర్చుపెట్టి రిజిస్ట్రేషన్ కోసం వెళ్లాల్సి వస్తోందన్నారు. రామగుండంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం అవసరమని తద్వారా రామగుండం నియోజకవర్గ ప్రజలు రిజిస్ట్రేషన్ ప్రక్రియను సౌకర్యవంతంగా నిర్వహించి, పెద్దపల్లికి వెళ్లడానికి ఖర్చు సమయాన్ని నివారించవచ్చున్నారు. రామగుండం నుండి ప్రతిరోజూ అనేక రిజిస్ట్రేషన్లు జరుగుతాయన్నారు.ముఖ్యమంత్రి



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కార్పొరేషన్ అభివృద్ధికి వంద కోట్ల నిధులను కేటాయించాలని కోరారు. అంతర్గాం మండలంలో ఇండస్ట్రియల్ పార్కు త్వరగా ఎర్పాటు చేయాలనీ విన్నవించారు. సిఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు.



**అగ్నిధారన్యూస్ ( సంగారెడ్డి)** జిల్లా రాయికోడ్ మండలంలోని ధర్మపూర్ నుండి బసవ భవన్ శంకుస్థాపన కార్యక్రమంకు బయలు దేరిన బసవ బంధువులు :హైదరాబాద్ లోని కోకపేట లోని బసవ భవన్ శంకుస్థాపన కార్యక్రమం కు గ్రామ వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు శంకర్ పాటిల్ ఆధ్వర్యంలో 20మంది వీరశైవ బంధువులు బయలుదేరారు. బయలు దేరిన వారిలో సంగయ్య స్వామి, సుధాకర్ పాటిల్ సంగమేశ్వర్, రాజు, అనిల్, మారుతీ, దత్తు, శివ కుమార్ సంజీవ్ రెడ్డి, సంగయ్య స్వామి తదితరులు వెళ్లారు.



**అగ్నిధార న్యూస్(సంగారెడ్డి జిల్లా)** ఆదివారం రోజు జహీరాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ భావన నిర్మాణంలో బాగంగా జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు , కొబ్బరి కాయ కొట్టిన బోర్ బావి తవ్వె కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జహీరాబాద్ టీఆర్ఎస్ పట్టణ అద్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, అంబే ద్కర్ సంఘం అద్యక్షులు మొగులయ్య గౌతమ్, రాజేందర్, నర్సయ్య, రాంచందర్ , శ్రీనివాస్, జైరాజ్, వరాలు, మోజస్, ఇజ్రాయేల్ బాబీ, రాంచందర్ భీమ్ వంశీ, బిచ్చయ్య, లక్ష్మీ కాంత్, శివప్ప, బండి మోహన్, ఉపేందర్, తదితరులు ఉన్నారు.

# నిత్యావసర వస్తువుల పంపిణీ





**కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటాలు.**
**ఏఐటియుసి నాయకులు**

**అగ్నిదార న్యూస్ ,(రామగుండం):** సద్దల బతుకమ్మ,దసరా పండుగ ల సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు మడ్డి ఎల్లా గౌడ్ కుమారులు మడ్డి క్రాంతి, మడ్డి కిరణ్ ల సహాకారంతో ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన కాంట్రాక్టు కార్మికుల సమావేశం లో కార్మికుల కు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు మడ్డి ఎల్లా గౌడ్, కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు బుర్ర తిరుపతి లు మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని కోరుతూ 18 రోజులు పాటు సమ్మె చేశారని, యాజమాన్యం వారి డిమాండ్ లను పరిష్కరించడం కోసం నిర్లక్ష్యం వహించినప్పటికిని కార్మికుల ఐక్యత వల్ల సమ్మె విజయవంతం జరిగిందని, యాజమాన్యం చర్చల పేరుతో కాలయాపన చేస్తూ, పరిష్కరించకుండా కోర్టు కు పోవాలని చూసిందని, దీని వల్ల కార్మికుల కు నష్టం జరిగే అవకాశం ఉందనే ఆలోచన తో జేఏసీ నాయకులు లేబర్ కమిషనర్ తో మాట్లాడి కొన్ని డిమాండ్ లను సాధించుకోవడం జరిగిందని, ఒప్పందం లో బాగంగా యాజమాన్యం కోవిడ్ తో మృతి చెందిన వారి కుటుంబాలకు 15 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపుకు సర్క్యులర్ జారీ చేసిందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా కాంట్రాక్టు కార్మికుల కు జీవో 22 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేయగా, అట్టి జీవో ను అమలు చేయాలంటే ప్రభుత్వం అనుమతి లేదని, ప్రభుత్వం అనుమతి ఇస్తే అమలు చేస్తామని ఈ నెల 26 న జరిగిన ఒప్పందం లో యాజమాన్యం అంగీకరిస్తూ, ప్రభుత్వానికి యాజమాన్యం లేఖ పంపించడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా కాంట్రాక్టు కార్మికుల కు వేతనాలు ఎప్పుడు ఇస్తారో తెలవదని, ఇప్పటినుండి ప్రతి నెలా 7వ తేది లోపు వేతనాలు చెల్లించడానికి యాజమాన్యం ఒప్పుకుందని వారు తెలిపారు. ఇవి కాకుండా ఇతర డిమాండ్ లను సాధించుకోవడం జరిగిందని, ఇది కాంట్రాక్టు కార్మికులు సమ్మె చేసి సాధించుకున్న హక్కులు అని, కార్మికుల విజయమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏఐటీయూసీ ఆద్వర్యంలో ఇంకా అనేక సమస్యల పై పోరాటాలు చేస్తామని, అందుకు కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీవన్ బ్రాంచి నాయకులు బోగ సతీష్ బాబు, అబుబాకర్, డి.సాయన్న, కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు అబ్దుల్ కరీం, చెంద్రశేఖర్, నాయకులు చల్ల రవిందర్, చెప్యాల భాస్కర్, రాంబాబు, సిరిసిల్ల మల్లేష్, పుల్లూరి రాంచందర్, చిలుముల రాజయ్య, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తాం

**అగ్నిధారన్యూస్(పెద్దపల్లి)** అనగారిన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కెవిపియస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపియస్ 24వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ కెవిపియస్ జెండా,ఆవిష్కరణ చేయడం జరిగింది, అనంతరం కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ కేవీపీఎస్ 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్య సాధనకోసం ఏర్పడిందని కెవిపిఎస్ ఏర్పడిన నాటి నుండి అనేక సమరశీల ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందని అన్నారు ఎస్సీ ఎస్టీ కమిషన్ సాబ్ ప్లాన్ చట్టం కులాంతర వివాహితులకు 2.50 లక్షల ప్రోత్సాహం పెంచుతూ జీవో 12 దళితులకు 2 ఎకరాల స్మశాన వాటిక స్థలం కోసం జివో 1235 దళితులకు101 వంద యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని జీవో నెంబర్ 342 ఎస్ఎమ్ హెచ్ కాలేజీ హాస్టల్ విద్యార్థులకు 500 పాకెట్ మనీ వంటి




అనేక విజయాలను కెవిపిఎస్ సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ , జిల్లా అధ్యక్షుడు మొదుంపల్లి శ్రవణ్,జిల్లా నాయకులు గద్దల శేఖర్, గ.రాజు శివాజీ,కె.సదయ్య తదితరులు పాల్గొన్నరు.

# ఉద్యమకారులకు గుర్తింపు ఏది

**అగ్నిధారన్యూస్ (ఓదెల)** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం హరిపురం గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఫోటోకి పూలమాల వేసి , పాలాభిషేకం చేసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు వినతి పత్రం సమర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రం కోసం ఆనాడు శాంతియుతంగా పోరాటం చేసి ఎంతోమంది అమరులైన సందర్భంగా పోరాట ఫలితంగా భారత దేశ స్వతంత్రం ఏర్పడడం జరిగింది అని ఆరోజు పనిచేసిన ప్రతి ఒక్కరికీ గౌరవం ఇచ్చి గుర్తించడం జరిగింది అని నేటి తెలంగాణ ఉద్యమ రథసారథి , ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో పని చేయడం వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది కాబట్టి ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు కార్డులు ఇచ్చి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నెలకు 25,000 పెన్షన్ ఇవ్వాలని కోరడం జరుగుతుంది అని రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్



నాయకత్వంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు అవుతుందని అన్నారు. ప్రతి తెలంగాణ ఉద్యమకారుని స్వాతంత్ర సమరయోధుల గుర్తించి గౌరవం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మల చంద్రయ , గుండెటి కిట స్వామి , తోట రాజ కొమురయ్య , అసరి కొమురయ్య , గుండేటి మొండయ్య , పోచమలు , తుమ్మల సదయ్య , మాకోటి మల్లయ్య , తోట రంగయ్య , నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బిరుదు



**అగ్నిధారన్యూస్( ఓదెల)** ఓదెల మండలం గూడెం గ్రామంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాల్వశ్రీరాంపూర్, ఓదెల రెండు మండలాల స్థాయి కబడ్డీ పోటీలల్లో ఓదెల టీం ,ఇందుర్తి టీం ఫైనల్ లో తలపడగా ఫైనల్ మ్యాచ్ ని టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ని ప్రారంభించి విజేతలుకు బహుమతులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజ మల్లు, ఓదెల జడ్పీటీసీ గంట రాములు యాదవ్, పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి, ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు శంకర్, జ్యోతి, నిర్వాహకులు రాము ప్రశాంత్ ,స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలన



**అగ్నిధారన్యూస్ (సుల్తా నాబాద్)** సద్దుల బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను పరిశీ లించిన మున్సిపల్ ఛైర్ పర్స న్ ముత్యం సునీత -రమేష్ గౌడ్ సుల్తానాబాద్ పట్టణం లోని పెద్ద చెరువు వద్ద జరగబోయే సద్దుల బతుకమ్మ నిమజ్జన సంబరాల ఏర్పాట్లను ఆదివారం మున్సిపల్ కౌన్సిల ర్లతో కలసి పరిశీలించిన మున్సిపల్ ఛైర్ పర్సన్ ముత్యంసునీత రమేష్ గౌడ్ పరిశీలించారు. ఈసందర్బంగా మాట్లాడుతూ బతుకమ్మ నిమజ్జనకు భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తు న్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, పసేడ్ల మమత, సంపత్, పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల కార్యక్రమం




**అగ్నిధార న్యూస్ "( సంగారెడ్డి)"**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధి లోని ఔరంగానగర్ గ్రామంలో ఆదివారం రోజు దుర్గామాత మండపం నుంచి లక్ష్మమ్మ దేవి ఆలయం వరకు బోనాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ఆడపడుచులు బోనాలు ఎత్తుకొని అమ్మ వారికి మొక్కలు చెల్లించుకున్నారు. బోనాల కార్యక్రమం తర్వాత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల పోరం ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్ పటేల్ రాయికోడ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి సర్పంచులు హనుమంతు ,నాగార్జునా కృష్ణ అడివయ్య.కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ ఏ ప్రభాకర్ . పటాన్చెరు కార్పొరేటర్ సోదరుడు మెట్టు ఎల్లేష్ యాదవ్ సిహెచ్ అంజయ్య .మాజీ సర్పంచ్ శంకర్, యాదగిరి ,తెరాస మండల యువ నాయకులు నరేష్ కాశీ బసవరాజ్ పటేల్ .కండక్టర్ సంగయ్య. రాజు గ్రామ పార్టీ అధ్యక్షుడు టిఆర్ఎస్ వెంకటేశం . అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దాత పాలడుగు పద్మమ్మ కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మరియు శివాజీ కమిటీ సభ్యులు గ్రామ అన్ని యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు

## సర్పంచ్ కి అరుదైన గౌరవం



**అగ్నిదార న్యూస్, (రావ ుగుండం):** మహీళా సెవకురాలికి దక్కిన మరో అరుదైన గౌరవం, ముస్త్యాల గ్రామ సర్పంచ్ రామ గిరి లావణ్య అతి చిన్న వయసు మహిళ సర్పంచ్ అయినప్పటికీ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి అవార్డులు అందుకోవడం జరిగిం ది. ఇందులో భాగంగా చేస్తున్న సేవలను గుర్తించి ఆదివారం రోజు, హైదరాబాద్ లో తెలంగాణా గాంధీ స్మారక నిది అవార్డ్ తెలంగాణ టూరిజం శాఖ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, శ్రీమతి డాక్టర్ ఎస్ పి భారతి , కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ న్యూ ఢిల్లీ చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అతి చిన్న వయసులో సర్పంచిగా గెలుపొంది అహర్నిశలు ప్రజాసేవకై, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తు, ఇంతవరకు ఎవరు కూడా చేయలేని పని విరు చేస్తూన్నారని స్వతంత్ర సమరయోధులను, సుమారు 400 మందిని గుర్తించి వారి చిత్రపటాలకు ప్రతిరోజు జయంతులు, వర్ధంతులు చేయడం అర్హనీయమని వీరు చేస్తున్న స్వతంత్ర సమరయోల వర్ధంతులు, జయంతులను గుర్తించి ఈ అవార్డు ఇవ్వడం జరుగుతుం దని అన్నారు. ఇంకా ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు మీరు చేయాలని అన్నారు

## అహింస మార్గాన్ని అందించిన మహనీయులు గాంధీజీ

**రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**అగ్నిదార న్యూస్, (రామగుండం):** ప్రపంచానికి అహింస సిద్దాంతాన్ని అందించిన మహనీయులు మహత్మగాంధీ అని, అహింస అనే ఆయుధంతో బ్రిటిష్ పాలకుల మెడలు వంచి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహ నీయుడు మహాత్మాగాంధీ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. అది వారం హైదరాబాద్ అసెంబ్లీ అవరణలో నిర్వ హించిన జాతిపిత మహాత్మాగాంధీ జయంతి లో ఎమ్మెల్యే పాల్గొని నివాళులు అర్పించారు. ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి శాంతియుత ఉద్యమాలతో పరాయిపాలకులను వెళ్ళగొట్టి, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చాడన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా బాపూజీ ఆశయాలబాటలో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాదించారన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ కి ఘనమైన నివాళులు

**ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**అగ్నిధారా న్యూస్ తలకొండ పల్లి (ఆమనగల్)** ఆమనగల్ మున్సిపాలిటీలో గాంధీ విగ్రహం దగ్గర మహాత్మ గాంధీ జయంతి సందర్బంగా కల్వకుర్తి శాసనసభ్యులు జైపాల్ యాదవ్ ముఖ్య అతిధిగా విచ్చేసి గాంధీ విగ్రహనికి పూల దండ వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ సంద ర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యాగ్రహాన్నే ఆయుధంగా మార్చి,అహింసా మార్గంలో జాతిని ముందుకు నడిపి, బ్రిటీష్ ముష్కరులను సరిహద్దులు దాటెల తరిమికొట్టి మనకు స్వేచ్ఛా, స్వాతంత్రాలను అందించిన జాతిపిత మహాత్మా గాంధీ, అన్నారు.నీవు చూపిన బాటలో నువ్విచ్చిన అహింసా,సత్యం,శాంతి అనే ఆయుధాలతో జాతి నిర్మాణం కోసం,చీలిపోతున్న మనుషులను సమత-మమతలతో తిరిగి కలిపేందుకు ప్రయత్నిస్తున్నాం,నువ్వు కలలుగన్న వసుదైక కుటుంబాన్ని నిర్మించేందుకు ప్రయత్నం చేయడమే,మేము మీకిచ్చే ఘన నివాళి అని అన్నారు.ఈకార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్,ఆమనగల్ మండల జడ్పీటీసీ అనురాధ పత్య నాయక్,సీఐ ఉపేందర్,జైరామ్ నాయక్,చుక్క నిరంజన్ గౌడ్,ఎంపీటీసీ కుమార్, టీఆరెఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి,అప్పం శ్రీను,భాస్కర్,సాయి,గాజుల శ్రీను,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో 5 కే రన్



**అగ్నిధారా న్యూస్ (తలకొండపల్లి)** భారతదేశానికి స్వాతం త్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జరుపుకునే వేడుకల్లో భాగంగా, మహాత్మా గాంధీ 153వ జయంతి సందర్భంగా ఉప్పల ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్,ఆదివారం రోజు, ఉప్పల ట్రస్టు నిర్వహణలో ఎస్సై కానిస్టేబుల్ శిక్షణ తీసుకుంటున్న 1200 మంది విద్యార్థుల తో ఫ్రీడమ్ 5 రన్ ఫిజికల్ డైరక్టర్ నందు ఆధ్వరంలో హైదరాబాద్, సరూర్ నగర్ మినీ ట్యాంక్ బండ్ దగ్గర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ తెలంగాణ ఉప్పల శ్రీనివాస్ మరియు తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,సుశీల, రాజేష్,డిసిపి విజయ్ కుమార్, ఏసిపి శ్రీధర్ రెడ్డి,మరియు సీఐలు నాగమల్లు,సీతారాం, ఎస్సైలు విజయ్,భాస్కర్, వెంకటేష్ అన్న మిత్రమండలి సభ్యులు,ఫ్రీడం 5 కే రన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అట్టుడికిన నియోజకవర్గం అదుపు చేసిన పోలీసులు









**అగ్నిధారన్యూస్( పెద్దపల్లిజిల్లా)** పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి నియోజకవర్గం లోని ఓదెల మల్లన్న ఆలయంలో ఆదివారం రోజు నాటకీయ పరిణామాల మధ్య మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ను పెద్దపెల్లి ఏసిపి సారంగపాణి అరెస్టు చేసి పెద్దపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించారు. తదుపరి ధర్మారం పోలీస్ స్టేషన్ కి తరలించారు .పది రోజులుగా నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి,లతో పాటు కాంగ్రెస్,టిఆర్ఎస్ పార్టీల మండల స్థాయి నాయకుల మధ్య కాక రేపిన అక్రమ ఇసుక ముడుపులపై సవాళ్లు ప్రతి సవాళ్ల పర్వానికి పెద్దపల్లి పోలీసులు చరమగీతం పలిపారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు విసిరిన సవాల్ ని దాసరి మనోహర్ రెడ్డి ఎక్కడ స్వీకరించినట్లు చెప్పకపోయినప్పటికీ మల్లికార్జున ఆలయానికి వెళ్లాలని సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో శనివారం నుండే విజయ రమణారావు తోపాటు ఆయన ముఖ్య అనుచరులను పెద్దపల్లి పోలీసులు హౌస్ అరెస్టు చేయాలని ప్రయత్నాలు చేసినప్పటికీ పోలీసుల కంటపడకుండా ఆదివారం ఉదయం విజయ రమణారావు

### ఓదెల మల్లికార్జున స్వామి

ఆలయం ప్రాంగణంలో ప్రత్యక్షం కావడంతో పోలీసులు ఒక్కసారిగా అలర్ట్ అయ్యారు. ఆలయంలో ప్రమాణం చేయడానికి వెళుతున్న విజయ రమణారావుని ఎసిపి సారంగపాణి నిలువరించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విజయ రమణారావు విసిరిన సవాల్ ని ఎక్కడ స్వీకరించినట్లు చెప్పకపోయినప్పటికీ ఆదివారం ఉదయం తన అనుచరులతో కలిసి ఓదెల మల్లికార్జున స్వామి ఆలయానికి బయలుదేరుతున్న సమయంలో పెద్దపల్లి ఎస్ ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి వచ్చి ఎమ్మెల్యే ను హౌస్ అరెస్టు చేశారు. అగ్నిధార పత్రికలో చెప్పినట్లుగానే జిల్లాలో రాజకీయ సవాళ్లు ప్రతి సవాళ్ల వరకే పరిమితం అవుతున్నాయి. రామగుండం, మంథని నియోజకవర్గాల్లో కూడా అధికార,వామపక్ష, ప్రతిపక్ష నాయకుల మధ్య ఏ విధంగానైతే సవాళ్లు ప్రతి సవాళ్లు విసిరుకొని పోలీసులచే అరెస్టు కాబడ్డారో సేమ్ టు సేమ్ పెద్దపల్లి నియోజకవర్గం లో కూడా సీన్ రిపీట్ అయింది. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తన ఇంట్లో అరెస్టు చేయగా చింతకుంట విజయ రమణారావుని ఓదెల మల్లన్న ఆలయం వద్ద పోలీసులు అరెస్టు చేశారు.

### పోలీస్ అంటే.

జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే జిల్లాలో జరుగుతున్న అన్ని అంశాల పైన పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు డేగ కన్ను వేసి ఉంచి పొంచి ఉన్న ప్రమాదాలను ముందే పసిగట్టి నియంత్రించడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం సఫలమవుతున్నారు. అధికారంలో ఉన్నవారినైనా, ప్రతిపక్షంలో ఉన్నవారినైనా, శాంతిభద్రతలకు సమస్య కలుగుతుంది అనుకున్నప్పుడు, నియంత్రించడంలో వెనుకకు తగ్గేదే లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్న పోలీసుల తీరుపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. సవాళ్లు ప్రతి సవాళ్లపై పోలీసులు సకాలంలో స్పందించనట్లయితే బడా నాయకులు బాగానే ఉన్నప్పటికీ కిందిస్థాయి నాయకులు కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే అవకాశం లేకపోలేదు, పెద్దపల్లి నియోజకవర్గం లోని ఐదు పోలీస్ స్టేషన్లో కాల్వ శ్రీరాంపూర్ పొత్క పల్లి సుల్తానాబాద్ పెద్దపల్లి జూలపల్లి పోలీస్ స్టేషన్లో పరిధిలో కాంగ్రెస్ టీఆర్ఎస్ కార్యకర్తలు మొత్తం 380 మందిని సెక్షన్ 151 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు అరెస్టు చేయడం జరిగిందని పెద్దపల్లి ఏసిపి సాదుల సారంగపాణి అగ్నిధార తెలిపారు. ఏది ఏమైనప్పటికీ పెద్దపల్లి ఏసిపి ఆధ్వర్యంలో సిఐలు ప్రదీప్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు సంయుక్తంగా చేసిన కృషి ఫలితంగా సమస్య తాత్కాలికంగా సర్దుమనిగినప్పటికీ రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో రాజకీయాలు ఎలాంటి మలుపులు తిరుగుతాయో వేచి చూడాల్సిందే.

# అందుకే కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నా



**న్యూఢిల్లీ:** ఽకాంగ్రెస్ జాతీయ అధ్యక్ష ఎన్నికల అభ్యర్థుల్లో ముందు వరుసలో ఉన్న ఆ పార్టీ సీనియర్ నేత మల్లికార్జున్ ఖర్గే కీలక విషయాలు వెల్లడించారు. అధ్యక్ష పదవికి ఏకాభిప్రాయ అభ్యర్థిని కలిగి ఉండటం చాలా మంచిదని తన పోటీదారు, ఎంపీ శశిథరూర్‌తో చెప్పినట్లు తెలిపారు, అలాగే, పార్టీ సీనియర్ నేతల ఒత్తిడి మేరకే పార్టీ అధ్యక్ష పదవి కోసం నామినేషన్ వేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు తాను ఎన్నికల్లో పోటీ చేయడానికి గల కారణాలను వివరించారు. ాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న మల్లికార్జున ఖర్గే ఆదివారం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించి కీలక విషయాలు వెల్లడించారు. తాను ఎవరి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించడానికి పోటీ చేయట్లేదని, పార్టీ సీనియర్ నేతలు, యువనేతలు కోరడం వల్లే బరిలోకి దిగినట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్‌ను బలోపేతం చేయడే తన లక్ష?్యమన్నారు. అలాగే తన వెనుక గాంధీ కుటుంబం ఉందని వస్తున్న వార్తలను కూడా ఆయన కొట్టిపారేశారు. గాంధీలు ఎవరికీ మద్దతు ప్రకటించలేదని చెప్పారు. ఎన్నికలు చాలా పారదర్శకంగా జరుగుతాయని పేర్కొన్నారు. జీ-23నేతలు మాత్రం తనకే మద్దతు తెలిపారని వివరించారు.

"రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సుముఖంగా లేకపోవడంతో ఎన్నికల్లో పోటీ చేయమని తోటి నాయకులు నన్ను కోరారు. నేను ఒకరికి వ్యతిరేకంగా పోటీ పడటం లేదు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కోసం పోటీలో నిలిచాను" అని చెప్పారు. ఇక, పార్టీలో ఇప్పుడున్న పరిస్థితి, శశిథరూర్ కోరిన మార్పుల గురించి పార్టీ ప్రతినిధులు, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నిర్ణయిస్తుందన్నారు. అంతేతప్ప విధాన పరమైన నిర్ణయాలను ఒక వ్యక్తి తీసుకోరని, సమష్టిగా తీసుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ఒక్కరికి ఒకే పదవి ఉండాలనే పార్టీ నిబంధనను గౌరవిస్తూ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలకు నామినేషన్ సమర్పించిన రోజే రాజ్యసభలో ప్రతిపక్షనేత పదవికి తాను రాజీనామా చేసినట్లు ఖర్గే వెల్లడించారు. ఒకేవేళ ఈయన అధ్యక్షుడిగా గెలిస్తే 136ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిన తొలి దళిత నేతగా అరుదైన ఘనత సాధిస్తారు. ఖర్గే గెలిస్తే కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి మార్పు రాదని, తాను గెలిస్తేనే సంస్కరణలు తీసుకొస్తానని శశిథరూర్ చెప్పిన విషయం తెలిసిందే. దీనిపై ఖర్గే స్పందించారు. ఎవరు గెలిచినా పార్టీలో సంస్కరణల కోసం సమష్టి నిర్ణయం తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే బీజేపీపై విమర్శలు గుప్పించారు ఖర్గే. కమలం పార్టీ పాలనలో దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరిగిందని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆ పార్టీ నెరవేర్చలేకపోయిందని ఆరోపించారు. పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆదివారం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నానని ఖర్గే వెల్లడించారు. "నేను ఎల్లప్పుడూ నా సిద్ధాంతం, రాజనీతి కోసం పోరాడుతూనే ఉంటాను. నేను ప్రతిపక్ష నాయకుడిగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా అనేక పర్యాయాలు పనిచేశాను. ఇప్పుడు మళ్లీ పోరాడాలనుకుంటున్నాను. అదే రాజనీతి, భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లాలనుకుంటున్నాను అని వెల్లడించారు. అధ్యక్ష పదవి కోసం కేవలం దళిత నాయకుడిగా పోటీలో లేనని, కాంగ్రెస్ నాయకుడిగా పోటీ చేస్తున్నాను" అని స్పష్టం చేశారు. కాగా, కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక ఈ నెల 17న జరుగుతుంది. 19న ఓట్లు లెక్కించి విజేతను ప్రకటిస్తారు. మరోవైపు ఖర్గేకు మద్దతుగా ఆయన కోసం ప్రచారంలో పాల్గొనేందుకు కాంగ్రెస్ అధికార ప్రతినిధి పదవులకు గౌరవ్ వల్లభ్, దీపిందర్ హుడా, నజీర్ హుస్సేన్ రాజీనామా చేశారు. ఎన్నికలు పారదర్శకంగా జరుగుతున్నా యని చెప్పేందుకే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నా రు. ఖర్గే విజయం కోసం తమవంతు కృషి చేస్తామన్నారు.

# పార్టీ నేతలను ఉద్దేశించి రాజస్థాన్ సీఎం గెహ్లాట్ సంచలన వ్యాఖ్యలు

**వేరొకరిని ఆమోదించడం కంటే రెబెల్ గా ఉండడమే మంచిదన్న యోచన**

**జరిగిన దానికి తాను క్షమాపణలు చెప్పినట్టు ప్రకటన**

**కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అమిత్ షాతో భేటీ అయ్యారంటూ వ్యాఖ్య**



రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ తన ప్రత్యర్థి సచిన్ పైలట్, ఇతర పార్టీ నేతలపై విమర్శనాస్త్రాలు ఎక్కు పెట్టారు. ఇతరులను (సచిన్ పైలట్) ఆమోదించడం కంటే రెబెల్ గానే పోరాడడం నయమన్న ఆలోచనతో ఎమ్మెల్యేలు ఉన్నట్టు పేర్కొన్నారు. ఇటీవలే కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి గెహ్లాట్ పోటీ పడాలని నిర్ణయించుకోవడం తెలిసిందే. ఆ సమయంలో తదుపరి సీఎం అభ్యర్థిగా సచిన్ పైలట్ తెరపైకి రావడంతో ఆయనకు వ్యతిరేకంగా, గెహ్లాట్ కు మద్దతుగా 82 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తామని బెదిరించడం తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి గెహ్లాట్ క్షమాపణలు సైతం చెప్పుకోవాల్సి వచ్చింది. జైపూర్ లో ఆదివారం మహాత్మాగాంధీకి గెహ్లాట్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "కాంగ్రెస్ చరిత్రలో మొదటి సారి ఏకవాక్య తీర్మానం ఆమోదం పొందలేదు. ఇందుకు నేను విచారిస్తున్నాను. ఇందుకు క్షమాపణలు కూడా చెప్పాను. కానీ, ఎందుకని ఈ పరిస్థితి తలెత్తింది? 2020లో సంరక్షకుడిగా ఉంటానని ఎమ్మెల్యేలకు నేను హామీ ఇచ్చాను. నేను రాజస్థాన్ వీడి వెళితే తమకు ఏం జరుగుతోందోనన్న ఆగ్రహం ఎమ్మెల్యేలలో ఉంది. రాజస్థాన్ సీఎల్పీ నేతగా జరిగిన దానికి నేను బాధ్యత తీసుకుంటున్నాను. ఇతరులను ఆమోదించడం కంటే రెబెల్ గా ఉండడం మంచిదని ఎమ్మెల్యేల ఆలోచన. కొందరు ఎమ్మెల్యేలు అమిత్ షా, జాఫర్ ఇస్లామ్, ధర్మేంద్ర ప్రదాన్ తో భేటీ కావడం అందరికీ తెలిసిందే. ప్రభుత్వాన్ని పడదోయాలని బీజేపీ చూస్తోందన్నది అందరికీ తెలిసిందే. ప్రభుత్వం ఐదేళ్లు పూర్తి చేసుకోవాలని వారు (బీజేపీ) కోరుకోవడం లేదు"అని గెహ్లాట్ వ్యాఖ్యానించారు.

## పట్టణంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**మున్సిపల్ ఛైర్ పర్సన్ ముత్యం సునీత -రమేష్ గౌడ్**



**అగ్నిధారన్యూస్ (సుల్తానాబాద్)** సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో గాంధీనగర్ లోని గాంధీ విగ్రహం వద్ద జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ గాంధీ విగ్రహం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. స్వతంత్ర పోరాటంలో గాంధీ చేసిన సేవలను ప్రజలకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ అనుమల అరుణ -బాబురావు, పసెడ్ల మమత -సంపత్, పారుపల్లి జ్ఞానేశ్వరి -గుణపతి, రెవెల్లి తిరుపతి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సాజీద్,మేనేజర్ అలిమోద్దీన్, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నిజాతిని నిరూపించుకోవాలి



**అగ్నిధారన్యూస్(ఓదెల)** ఓదెల మల్లికార్జున గుడికి వచ్చిన మాజీ ఎమ్మెల్లే విజయ రమణరావుని పోలీసులు అడ్డుకోవడంతో మల్లన్న స్వామి చిత్రపఠం పైన ప్రమాణం చేసిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్లే చింతకుంట విజయరమణరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓదెల మల్లికార్జున స్వామి మీద ఇసుక అవినీతిపై ప్రమాణం చేయాలనే సవాలును స్వీకరించకుండ మల్లన్న గుడికి వచ్చిన నన్ను పోలిసులు అడ్డుకుని పోలిస్ స్టేషనుకు తరలించిన ,ఇసుక అవినీతిలో తన నిజ స్వరూపం,అక్రమాలు బట్ట బయలు అవుతున్నాయన్న దురుద్దేశంతో విసిరిన సవాలు స్వీకరించకుండా పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయించడం సిగ్గు చేటు అన్నారు. ఓదెల మల్లికార్జున స్వామి చిత్రపఠంపై ప్రమాణం చేస్తూ ఇసుక అవినీతిలో తనకు ఎలాంటి ప్రమేయం లేదని తెలుపుతూ పెద్దపల్లి ఎమ్మెల్లే దాసరి మనోహర్ రెడ్డి చిత్తశుద్ధి ఉంటే ఇసుక అవినీతిపై మల్లన్న స్వామి పై ప్రమాణం చేసి తన నిజాయతీ నిరూపించుకోవాలని విజయరమణారావు డిమాండ్ చేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ




**అగ్నిధారన్యూస్ (పెద్దపల్లిటౌన్)** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న 110 మంది పారిశుద్య కార్మికులకు దసరా పండుగ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కొత్త బట్టలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజాసేవలో నిమగ్నమై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ కార్మికుల సేవలు మరువలేని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్, రాజ్ కుమార్, కొమురయ్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గృహ రుణాల రేట్లను పెంచేసిన పలు బ్యాంకులు

ప్రభుత్వ రంగ బ్యాంక్ లు ఎస్ బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా గృహ రుణాలపై రేట్లను పెంచేశాయి. గత వారం ఆర్బీఐ కీలక రెపో రేటును అర శాతం పెంచడం తెలిసిందే. దీంతో బ్యాంక్ లు సైతం వెంటనే రుణాలపై రేట్లను సవరించేశాయి. ఎస్ బీఐ అయితే అర శాతం పెంచింది. ఎక్స్ టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటు (ఈబీఎల్ఆర్), రెపో లింక్డ్ లెండింగ్ రేటును అరశాతం పెంచింది. దీంతో ఎక్స్ టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటు 8.55 శాతానికి, రెపో లింక్డ్ లెండింగ్ రేటు 8.15 శాతానికి చేరింది. బ్యాంక్ ఆఫ్ బరోడా రెపో లింక్డ్ లెండింగ్ రేటును సవరించింది. 8.45 శాతం చేసింది. అంటే గృహ రుణాలపై ఈ రేటు అమలు కానుంది. ఇందులో ప్రస్తుత రెపో రేటు 5.90 శాతానికి, మార్క్ అప్, బేస్ స్ప్రెడ్ పేరుతో మరో 2.55 శాతం కలసి ఉంది. బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో లింక్డ్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటు 8.75 శాతానికి పెరిగింది. ఇవే కాకుండా పలు ప్రైవేటు రంగ బ్యాంకులు, ఎన్ బీఎఫ్ సీలు కూడా రేట్లను సవరించాయి.

## మూగబోయిన ఆర్బిటర్...



అంగారకుడిపై పరిశోధన నిమిత్తం భారత్ ఎనిమిదేళ్ల కిందట చేపట్టిన మార్స్ ఆర్బిటర్ మిషన్ 'మామ్' (ఎంవోఎం) ముగిసింది. 2013 నవంబరు 5న రోదసిలోకి పంపిన మామ్ స్పేస్ క్రాఫ్ట్ మూగబోయింది. ఇటీవలే తన చివరి సందేశాన్ని గ్రౌండ్ స్టేషన్ కు పంపింది. వాస్తవానికి ఈ ఆర్బిటర్ ను 6 నెలలు పనిచేసేలా డిజైన్ చేశారు. అయితే ఇది ఎనిమిదేళ్లుగా పనిచేస్తూనే ఉంది. ఇటీవలే గ్రౌండ్ కంట్రోల్ తో సంబంధాలు కోల్పోయింది. ఇంధనం అయిపోవడం, బ్యాటరీ శక్తి తరిగిపోవడం వంటి కారణాలతో ఈ ఆర్బిటర్ పనితీరు నిలిచిపోయిందా? అనే కోణంలో ఇస్రో కారణాలు అన్వేషిస్తోంది. అంగారకుడి ఉపరితలంపై సుదీర్ఘకాలం పాటు సంభవించిన భారీ గ్రహణం వల్ల ఇది శక్తిని సమకూర్చుకోలేకపోయిందన్న కోణంలోనూ ఇస్రో విశ్లేషిస్తోంది. సాధారణంగా గ్రహణం సమయంలో దీని యాంటెన్నాను మరో దిశకు మళ్లించే యాంత్రిక విన్యాసం విఫలమైనందువల్లే ఇది పనిచేయడం ఆగిపోయి ఉంటుందన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. కాగా, ఇక ఈ స్పేస్ క్రాఫ్టను తిరిగి భూమికి తీసుకురావడం సాధ్యమయ్యే పనికాదని యూఆర్ రావు శాటిలైట్ సెంటర్ (యూఆర్ఎస్ సీ)కు చెందిన ఓ శాస్త్రవేత్త తెలిపారు. మరో సీనియర్ శాస్త్రవేత్త స్పందిస్తూ... "ఈ ఏడాది ఏప్రిల్ లో అంగారకుడిపై సుదీర్ఘ సమయంపాటు గ్రహణం ఏర్పడింది. గ్రహణం నుంచి వెలుపలికి వచ్చేందుకు స్పేస్ క్రాఫ్టలో తగిన ఏర్పాట్లు ఉన్నాయి. గతంలోనూ ఇలాంటి గ్రహణాల నుంచి ఇది విజయవంతంగా వెలుపలికి వచ్చింది. అయితే ఈసారి గ్రహణం నుంచి తప్పించుకునే క్రమంలో ఇంధనం అయిపోయి ఉండొచ్చు. లేకపోతే, రోల్ స్పిన్ కమాండ్ కారణంగా భూమికి అభిముఖంగా ఉండాల్సిన యాంటెన్నా దిశ మారిపోయి ఉండాలి" అని వివరించారు. భారత్ చేపట్టిన మార్స్ ఆర్బిటర్ మిషన్ బడ్జెట్ రూ.450 కోట్లు. ఈ ఆర్బిటర్ బరువు 1.35 టన్నులు. ఈ ఆర్బిటర్ ను పీఎస్ఎల్వీ రాకెట్ అంతరిక్షంలోకి మోసుకెళ్లింది. విజయవంతంగా అంగారక కక్ష్యలోకి ప్రవేశించిన మామ్... ఇప్పటిదాకా ఎంతో విలువైన సమాచారాన్ని శాస్త్రవేత్తలకు అందించింది. మామ్ సేకరించిన డేటాను ప్రపంచవ్యాప్తంగా అనేక అంత

# సిపిఎం ఆధ్వర్యంలో బాలకృష్ణన్,కు సంతాపం

**అగ్నిధార న్యూస్ (తలకొండపల్లి)** సిపిఎం పార్టీ సభ్యులు పొలిట్ బ్యూరో సభ్యులు కొడియేరి బాలకృష్ణన్ మరణం పట్ల, తలకొండపల్లి మండల కేంద్రంలో పార్టీ సభ్యులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలపడం జరిగింది,అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి కురుమయ్య మాట్లాడుతూ కామ్రేడ్ కొడియేరి బాలకృష్ణన్ 1953 నవంబర్ 16న కేరళలోని కన్నూర్ జిల్లాలో తలసేరి గ్రామంలో జన్మించారని,కాలేజీ చదువుతున్న రోజుల్లో రాజకీయాల్లోకి క్రియాశీలకంగా ప్రవేశించారని తిరువనంతపురంలోని యూనివర్సిటీ కాలేజీలో విద్యార్థి రాజకీయాలు చురుకుగా పాల్గొన్నారు. అదే విధంగా 1970లో ఎస్ఎఫ్ఐ లో చేరి 1979 వరకు ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ సహాయ కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. అదేవిధంగా 2006 నుంచి 2011 వరకు రాష్ట్ర హోం మంత్రిగా,పర్యాటక శాఖ మంత్రి బాధ్యతలు నిర్వహించారని,2017 ఫిబ్రవరి 23 న సిపిఎం పార్టీ కేరళ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారని తెలిపారు. ఆయన మరణం వార్త సిపిఎం పార్టీ శ్రేణుల్లో విషాదం నింపిందని, కమ్యూనిస్టు పోరాటయోధుడు ప్రజల కోసం శ్రమించే దీటైన పోరాట యోధుడు కోడియేరి బాలకృష్ణన్ అని పేర్కొన్నారు. దోపిడీ లేని భారత సమాజం కోసం సామాజిక పరివర్తన కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని, అణగారిన వర్గాల కోసం వారి అభ్యున్నతి కోసం తన జీవితం అంకితం చేసిన చతురత కలిగిన నాయకుడని కొనియాడారు.వీరి మరణం పార్టీకి తీరని లోటని కొడియారి బాలకృష్ణన్ దారిలో మునుముందు పోరాటాలు కొనసాగిస్తామని తెలుపుతూ పూలతో నివాళులర్పించి వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో తలకొండపల్లి మండల కమిటీ పార్టీ సభ్యులు కానుగుల వెంకటయ్య,దుబ్బ చెన్నయ్య, మరియు పార్టీ సభ్యులు దైవానందం,చెన్నయ్య, పర్వతాలు, జంగయ్య, పోచయ్య, సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.



## బడుగులకు భరోసానిస్తున్న ఐక్యత ఫౌండేషన్

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్నిధారా న్యూస్ తలకొండపల్లి (వెల్దండ)**వెల్దండ మండల పరిధిలోని గుబ్బల గట్టు తండాకు చెందిన, నిరుపేదరాలు రాత్లావత్ మత్రు, గత రెండు సంవత్సరాల నుంచి కిడ్నీ వాపు వ్యాధితో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి,మెడికల్ ఖర్చుల నిమిత్తం రూ 10000/- ఆర్థిక సహాయం ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తన సోదరుడు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, ద్వారా అందించడం జరిగింది. అనంతరం,మాత్రు కుటుంబ సభ్యులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మల్లయ్య,రమేష్ గౌడ్,జగన్, కొండల్,శ్రీశైలం,చౌదర్ పల్లి చంద్రశేఖర్,భాస్కర్,రమేష్,రాహుల్, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి



**అగ్నిధారన్యూస్ (సంగారెడ్డి)**జిల్లా న్యాల్కల్ మండలంలోని మలిగి గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారుతి ఎంపీటీసీ శివానంద శ్రీపతి వార్డ్ సభ్యులు సిద్ధారెడ్డి బాలాజీ విట్టల్ రంగమ్మ సీఎ నర్సారెడ్డి యువ లీడర్ ఈటమ్మ అంగన్వాడీ టీచర్లు సుకుమారి వసంత ఫీల్డ్ అసిస్టెంట్ అంబికా రేషన్ డీలర్ భీమ్రావు ఆశ వర్కర్లు జగదేవి శివ లీల అంగన్వాడీ ఆయాలు నాగమ్మ గోపమ్మ గ్రామం ప్రజలు నగేష్ చంద్రయ్య హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని రక్షించాలి



**అగ్నిధారన్యూస్ (సంగారెడ్డి)** జిల్లా నాగల్ గిద్ద మండలం ముక్తాపూర్ గ్రామానికి చెందిన పర్యావరణ కార్యకర్త జ్ఞానేశ్వర్ సైకిల్ యాత్ర కర్ణాటక రాష్ట్రం బీదరకు చేరుకుంది బీదర్ కలెక్టర్ గోవింద్ రెడ్డి జ్ఞానేశ్వర్ పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న కృషిని అభినందిస్తూ యువతకు స్ఫూర్తి మీలాంటి యువతనే అని పేర్కొన్నారు గాంధీ జయంతి సందర్భంగా జ్ఞానేశ్వర్ కలెక్టరుగారికి మొక్కను బహుకరించారు ఈ కార్య క్రమంలో భాగంగా జ్ఞానేశ్వర్ పర్యావరణ పరిరక్షణ పట్ల బీదర్ జిల్లాఅధికార యంత్రాంగానికి అవగాహన కార్య క్రమం నిర్వ హించారు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు జ్ఞానేశ్వర్ కి ఘనస్వా గతం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జిల్లా ఎస్పీ కిశోర్ బాబు పాల్గొన్నారు.

## అన్నదానం చేసినఉత్సవ కమిటీ



**అగ్నిధారన్యూస్** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడ్ పల్లి గ్రామంలో దేవి నవరాత్రులలో భాగంగా శ్రీదురా ్గభవాని ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మ వారికి ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేసి,ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నదానం చేయడం జరిగింది అలాగే ఆలయం వద్ద సాయంత్రం 1,116/-దీపాలతో దీపారాధన చేయడం జరుగుతుందని తెలిపారు.

## సరస్వతి దేవిగా ముమ్మదేవి అమ్మవారు



**అగ్నిధార న్యూస్** సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయి కోడ్ లోని ముమ్మ దేవి ఆలయంలో దస రా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏడవరోజు ఆదివారం ముమ్మదేవి అమ్మవారిని అర్చకులు సందీప్ జోషి చదువుల తల్లి సరస్వతి దేవిగా తీర్చిదిద్ది, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

# స్థానికత ఉద్యోగుల హక్కు




**అగ్నిధార న్యూస్ ( సంగారెడ్డి జిల్లా)** ఆదివారం రోజు సంగారెడ్డి లో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసింది స్థానికత,స్థానికత అస్తిత్వం పూనదిగానే నాడు నేడు ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడింది. అందుకుగాను అనేక ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు,విద్యార్థి సంఘాలు, కవులు, కళాకారులు, మేధావులు,నీళ్లు, నిధులు, నియామకాలు స్థానికులకు దక్కాలని ఉద్యమం ఎగిసిపడి తెలంగాణ రాష్ట్రం సాకారం అయ్యింది. మన తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత అందరూ తమ తమ కలలు, సాకారం అవుతాయి అని సంబరపడిపోయారు. సంబరాల్లో మునిగి తేలారు. కానీ తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన 8 సంవత్సరాలకు జి.ఓ 317 ని తీసురావటం వల్ల స్థానిక ఉద్యోగ ఉపాధ్యాయులు స్థానికేతారులుగా మారిపోవడం వల్ల సుమారు 17 మంది ఉద్యోగ ఉపాధ్యాయులు ఊపిరి వదిలారు. సుమారు 40 వేల మందికి పైగా ఉద్యోగ ఉపాధ్యాయుల స్థానికత ప్రశార్థకం అయ్యింది. ఏదో మాములు బదిలీ అయితే ఏ ప్రాంతంలోనైనా ఉద్యోగ ఉపాధ్యాయులు పని చేయటానికి ఏ మాత్రం సందేహించరు కానీ జీవితాంతం ఉద్యోగ ఉపాధ్యాయులు తనది కానీ జిల్లా జోన్ ,ముల్టి జోన్ లలో పని చేయాలనే నిబంధన మానసిక క్షోభ కు గురిచేస్తుంది అని సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో గల గాంధీ జయంతి నాడు విగ్రహానికి పూల మాల వేసి, వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యకరనికి మద్దతుగా 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయలు. కె.విఠల్, సియాసత్ అలీ, మహేష్, శ్రీనివాస్, మన్నెల్లి శ్రీనివాస్, మహతబ్ అలీ,శివరాజ్, అశోక్, హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, శాంతమ్మ,సమాధాన, నేహా,సుశీల, అనిత,స్వరూప, సమాధాన, రాణి, మరియు టి. పీ. టి. ఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ , రాష్ట్ర కౌన్సిలర్ లక్మయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ మద్దతు తెలిపారు.

# అంబరాని అంటిన బతుకమ్మ సంబరాలు



**అగ్నిధారన్యూస్(సంగారెడ్డి జిల్లా)** ఆదివారం రోజు జహీరాబాద్ పట్టణంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మాత ఆలయం ఆవరణలో ఆర్య వైశ్య మహిళ సంఘం వారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు జరిగాయి.. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు... బతుకమ్మ సంబరాలు పురస్కరించుకుని నిర్వహించిన పోటీలలో గెలుపొందిన మహిళలకు నగదు బహుమతులను అందజేశారు... మొదటి బహుమతి 5000 రూ..నగదు బహుమతిని చోక్కరపు రేఖ ,రెండవ బహుమతి రూ..3000 నగదు కల్వ విజయ ,ముడవ బహుమతుల 2000 ను కొబ్బజి వసంత,సూరంపల్లి వాణి గెలుచుకున్నారు.. నగదు బహుమతులను నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరపున అధ్యక్షుడు నామ రవికిరణ్ అందజేశారు..3 ప్రోత్సాహక బహుమతులు పద్మావతి మెడికల్ తరపున అల్లాడి శంకర్ అందజేశారు.. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బెజుగం రాజ్ గోపాల్ , ప్రధాకార్యదర్శి నామ రవికిరణ్,ఉప అధ్యక్షులు బాల్ చెందర్, పాండయ్య కోశాధికారి అల్లాడి కృష్ణ మహిళ సంఘం అధ్యక్షురాలు మారంవార్ వు కల్పన,ప్రధాన కార్యదర్శి మ్యాడం పద్మ ,ఉప అధ్యక్షులు మంకల్ లత,వీరమని కోశాధికారి బెజుగం సుప్రియలు,మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.. కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా విజయ లక్ష్మి,నందిని రెడ్డి, మ్యాడం సుధ,గాద వసుంధర వ్యవహరించారు ..

# మహాత్మా గాంధీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

సర్పంచ్ లలిత జ్యోతయ్య



రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రం బస్టాండ్ ఆవరణంలో మన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తూ మహాత్మ గాంధీ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లలిత జ్యోతయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహ ఏర్పాటు జరగలేదని,అతి తొందరలో విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోతయ్య,ఉపసర్పంచ్ అనిల్, ఎంపీటీసీ హేమ రాజు,సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్, వార్డ్ మెంబర్ కోటీశ్వర్,వార్డ్ మెంబర్ విటల్, పాండు, దశరథం, రవికుమార్, మల్లేష్, తుమ్మ రమేష్,కండే జగదీశ్వర్ గుప్తా,అజీమ్,బోల యాదగిరి, జంగయ్య, యాదయ్యా, మెకానిక్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**అగ్నిధార న్యూస్ (తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ,153,వ జయంతి వేడుకలు గ్రామ సర్పంచ్ చంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింసా సత్యం శాంతి అనే మూడు నినాదాలతో ఒక్క రక్తక బొట్టు కూడా నేలపై పడకుండా భారతదేశానికి స్వతంత్రాన్ని సాధించి పెట్టిన మన జాతిపిత మహాత్మా గాంధీ,అని అన్నారు. ఈరోజు మనం ఇంత స్వతంత్రంగా జీవిస్తున్నాము అంటే అందుకు కారణం జాతిపిత,ఆయన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప యుగపు రుషుడని ఆయనను స్మరించుకోవడం ప్రతి భారతీ యుడు కర్తవ్యం గా భావించాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి బాలరాజ్ మరియు అంగన్ వాడి టీచర్ నిర్మల, ఆశావర్కర్ మాధవి,జామ భాస్కర్, సత్యనారాయణ, జాజాల శ్రీను,ఆంజనేయులు, శ్రీశైలం ,బాలయ్య,గ్రామ పెద్దలు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీమార్గం ఆదర్శప్రాయం



**అగ్నిధారన్యూస్ (సంగారెడ్డి)** జిల్లా జెడ్పీ చైర్మన్ పట్లోల్ల మంజుశ్రీ జైపాల్ రెడ్డి అధ్వర్యం లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈసందర్భంగా పట్లోల్ల మంజుశ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, హక్కుల సాధనకై శాంతియుత పోరాటమార్గాన్ని ప్రవచించి ఆచరణలో చూపిన మహాత్మ గాంధీ చిరస్మరణీయులు ప్రపం చానికి అహింస సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన గాంధీ మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయం అనుసరణీయం ఆ మహాత్ముని అడుగు జాడలో నడవాలి ప్రజలకు కోరారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ , సంగారెడ్డి టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణా రాష్ట్ర టీఎస్ హెచ్ డీ సీ చైర్మన్ చింత ప్రభాకర్, సీఈవో ఎల్లయ్య , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి పూలమాలలు



**అగ్నిధారన్యూస్ (సంగారెడ్డి జిల్లా)** ఆదివారం రోజు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భం గా జహీరాబాద్ పట్టణం లోని మున్సిపల్ కార్యాల యం ఆవరణంలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తు మహాత్మాగాంధీ అడుగు జాడలలో నేటి యువతరం నడవాలని, అహింసా మార్గంతోనే స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహొన్నత వ్యక్తి గాంధీ మహాత్ముడని సత్యం,అహింసా, ధర్మం, మార్గాలలో నడిచిన బాపూజీ కుల, మతవర్గ విభేదాలు లేని అభివృద్ధి చెందిన భారతదేశాన్ని కలలు కనటమే కాకుండా అందుకు కృషి చేస్తూ అమరులయ్యారని వారు త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పట్టణ అద్యక్షులు సయ్యద్ మోహిఉద్దిన్, పట్టణ ప్రదాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డీ, మాజీ మున్సిపల్ చైర్మన్ లు మహంకాల్ సుభాష్,. అల్లాడి నర్సింహులు, తంజిం, ఆలయ చైర్మన్ వెంకటేశం, మాజీ ఎంపీపీ విజయ కుమార్, మాజీ కౌన్సిలర్ లు జహంగీర్, యూనిస్, జైరాజ, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గ భవానికి ప్రత్యేక పూజలు

జడ్పీటీసి పైతర మీనాక్షి సాయికుమార్ దంపతులు



**అగ్నిధార న్యూస్ ( సంగారెడ్డి)** జిల్లా మునిపల్లి మండలం తన స్వగ్రామం ఖమ్మం పల్లి గ్రామంలో నవరా త్రులు సందర్భంగా ఏడవ రోజు సరస్వతి దేవి రూపంలో ఉన్న దుర్గ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరినీ సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని వేడుకొన్న జడ్పీటిసి పైతర మీనాక్షి సాయికుమార్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులుపైతర సాయికుమార్ కార్యక్రమంలోమ్యాతరి మాణయ్య కలాల్ అంజయ్య బుర్ర సురేష్ బుర్ర రాములు కలాల్ వెంకటేశం కృష్ణమూర్తి కలాల్ నందు పైతర మహేష్ అంకాల శేఖర్ బుర్ర శివ అంకాల అనిల్ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో మహిళలు యువకులు పాల్గొన్నారు.

## క్యాంప్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**అగ్నిధార న్యూస్ మంచిర్యాల** మంచి ర్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఘనంగ బతుకమ్మ సంబరాలు. హాజరైన ఎమ్మెల్యే సతీమణి నడిపెల్లి రాజకుమారి కోడలు నడిపెల్లి ఉదయశ్రీ ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బతుకమ్మ పండుగ సంబరాల్లో భాగంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సంబరాల్లో ఎమ్మెల్యే సతీమణి నడిపెల్లి రాజకుమారి, కోడలు నడిపెల్లి ఉదయశ్రీ పాల్గొని, మహిళలలో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా ప్రజాప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com